క్లుప్తంగా

నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా సాయిరాజ్ తదితరులు

సోంపేట: రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని సిరిమామిడి పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఎవరైనా అర్హులకు పథకాలు రాకుండా ఉంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శాడి శ్యాంప్రసాద్ రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు, సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ పి.సరోజిని, బట్టి మాధవ రావు, సూరాడ పాపారావు పాల్గొన్నారు.

కళింగ వన భోజనానికి ఆహ్వానం



స్పీకర్ తమ్మినేనికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస వేదికగా ఈనెల 8వ తేదీన జరగనున్న కళింగ వన భోజనానికి స్పీకర్ తమ్మినేని సీతారాంకు పలాస నియోజకవర్గ కళింగ సంక్షేమ సంఘ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఆమదాలవలస క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కళింగ సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి చర్యలు

నందిగాం: మండలంలోని కొండ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి మండలంలోని కల్లాడ పంచాయతీ భర్తుపురం గ్రామ రహదారి నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు కేజీబీవీని సందర్శించి, సమస్యలు తెలుసుకున్నారు. విద్యాలయం ఎస్‌వో రమ్య తాగునీటి సమస్య ఉందని తెలపడంతో మండల పరిషత్ నిధుల నుంచి బోరు ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అలాగే విద్యార్థినులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కురమాన బాలకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వధువుకు సాయం

కాశీబుగ్గ: ఆమదాలవలసకు చెందిన అందవరపు గోవిందరావు కుమార్తెకు పెళ్లి కుదిరింది. అయితే వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో కాశీబుగ్గకు చెందిన వాసవి సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. ఆ కుటుంబానికి రూ.73,738 నగదు, రూ.4 వేల విలువైన పట్టుచీర, ట్రాలీ సూట్‌కేస్, ఇతర సారె సామాన్లు కాశీబుగ్గలో సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కేవీ గోపాల్, కోట్ని రమేష్, పెంట ఉదయ్‌కుమార్, బరాటం కాశీ, అందవరపు కల్యాణ్, బాలాజీ గుప్త, పెంట రత్నాకర్, పెంట శ్రీను, తంగుడు హరి, సిందిరి మధు తదితరులు పాల్గొన్నారు.

'మిల్లర్ల తీరుతో రైతులకు అన్యాయం'

మందస: మిల్లర్ల తీరుతో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతాడ గణపతి, మట్ట షణ్ముఖరావు ధ్వజమెత్తారు. ఈ మేరకు మిల్లుల ఎదుట సోమవారం నిరసన తెలియజేసి, తహసీల్దార్ బడే పాపారావుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారం చేస్తున్న మిల్లర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ గ్యారంటీ తీసుకోని మిల్లర్ల అనుమతులు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.దేవేంద్ర, మట్ట ధర్మారావు, కె.బాలకృష్ణ, బి.నూకయ్య, పి.ముకుందరావు, మోహనరావు, జయరాం, ధర్మారావు, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కంచిలి: మండలంలోని నువాగడ పంచాయతీ పరిధిలో ఉన్న ఐదు గిరిజన గ్రామాలకు స్థానిక ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు 100 దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. డాక్టర్ కృష్ణంరాజు, నరేష్, పురుషోత్తం, ప్రాతిం మెద్దా, మోహన్ రైక, కేదార్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

టెక్కలి: తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ద్వారా సోమవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పాఠశాలలో సుమారు 15 మంది విద్యార్థులకు ఈ వస్త్రాలను అందజేశారు. బిగ్ హెల్ప్ డైరెక్టర్ ఆర్.రమేష్‌కుమార్, హెచ్ఎం ఎ.ధర్మారావు, ఎంపీటీసీ ఎస్.అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: బెండి వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పూజలు



కవిటి: పూజలందుకుంటున్న చక్రధర పెరుమాళ్‌స్వామి



ఇచ్ఛాపురం రూరల్: భక్తులకు దర్శనమిస్తున్న వేంకటేశ్వర స్వామి

కమనీయం... ఉత్తర ద్వార దర్శనం



ఇచ్ఛాపురం: పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆలయాల్లో శాస్త్రోక్తంగా సోమవారం నిర్వహించారు. వేకువజాము నుంచే విశేష పూజలతో పాటు ఉత్తర ద్వార దర్శనాలను కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల అన్నసంతర్పణ చేపట్టారు. – సాక్షి నెట్‌వర్క్



మందస: ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న వాసుదేవ పెరుమాళ్‌స్వామి



ఇచ్ఛాపురం రూరల్: బొడ్డబడలో దర్శనానికి వేచివున్న భక్తులు



కాశీబుగ్గ: వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



సోంపేట: మామిడిపల్లిలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు



కాశీబుగ్గ: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ బోర పుష్ప

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను సోమవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న బైజూస్ కంటెంట్‌ను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

మందస: మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం ఆవరణలో మహిళలకు పెరటి కోళ్ల యూనిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చెందాలంటే మహిళలను ప్రోత్సహించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం సాయం అందజేస్తోందన్నారు. మండలంలోని మహిళా సంఘాలకు రూ.2.09 లక్షల వ్యయంతో 53 యూనిట్లను అందజేయడం జరుగుతోందన్నారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్ అగ్గున్న సూర్యారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఏపీఎం గొడబ ప్రసాదరావు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సవర కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ దువ్వాడ తదితరులు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- టెక్కలిలో గడప గడపకూ మన ప్రభుత్వం

టెక్కలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం-4 పరిధి పెద్ద చేరీవీధి, చిన్నచేరీవీధి ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఒక సంక్షేమ పథకం అందాలంటే కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం అర్హత ఉన్న లబ్ధిదారుడి ఇంటికే సంక్షేమ పథకాలు వస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, వైస్ సర్పంచ్ జి.విశ్వశాంతిరెడ్డి, ఎంపీటీసీ పి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పండగ



ఇచ్ఛాపురం రూరల్: మశాఖపురంలో ఆనందం వ్యక్తం చేస్తున్న వృద్ధులు



వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడు సచివాలయం వద్ద కొత్త పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వం పెంచిన పింఛన్లను వలంటీర్లు, నాయకులు రెండో రోజు సోమవారం అందజేశారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్మును పెంచుకుంటూ వెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలియజేస్తున్నారు. అలాగే కొత్త పింఛన్లు సైతం మంజూరవ్వడంతో అవ్వాతాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: కె.కొత్తూరులో కొత్త పింఛన్లు అందజేస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం: పింఛన్ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



నందిగాం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



పలాస: టెక్కలిపట్నంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పద్మ

ఆర్థిక సాయం అందజేత

మందస: మండలంలోని పెద్ద సుమ్మాదేవి గ్రామానికి చెందిన రామారావు, జ్యోతి దంపతుల కుమార్తె వితికకు బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టుకుపోయింది. పాప శస్త్ర చికిత్సకు రూ.6 లక్షల వ్యయం అవుతుందని డాక్టర్లు చెప్పారు. పరిస్థితి తెలుసుకున్న శ్రీవనపుత్ర సేవాసంస్థ ప్రతినిధులు మజ్జి భాస్కరరావు, కొల్లి ఫల్గుణరావు, హనుమంతు జనార్ధన్, రుంకు తారకేశ్వరరావు, రవి, కుమార్‌లు ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. మరింతమంది దాతలు ముందుకు రావాలని కోరారు.

రూ.10 వేల వితరణ

సంతబొమ్మాళి: వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామంలో నిర్మిస్తున్న స్వామీ వివేకానంద ధ్యాన మందిరానికి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ మొత్తాన్ని ధర్మం శ్రీరామకృష్ణ సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో భావనపాడు సర్పంచ్ బి.మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

కంచిలి: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పూల మొక్కలను సోమవారం నాటారు. ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, ఏపీవో జి.ధనుంజయ, మఠం సరియాపల్లి ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం పాల్గొన్నారు.